# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి

- మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి
- మౌలాలి డివిజన్‌లో పాదయాత్ర..

మల్కాజిగిరి, అల్వాల్, అక్టోబర్ 25: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మౌలాలి డివిజన్‌లోని బస్తీలు, కాలనీల్లో ఆయన పాదయాత్ర చేపట్టారు. అలాగే.. ఆయా కాలనీల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొన్నారు. పాదయాత్ర చేస్తూ .. ప్రభుత్వ పథకాలు వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటువేయాలని వాహన దారులను కోరారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ .. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. పేద కుటుంబాలకు సన్న బియ్యం, తెల్ల రేషన్‌కార్డు ఉన్న పేద కుటుంబాలకు రూ.5లక్షల జీవిత బీమా, దివ్యాంగులకు రూ.6,016పెన్షన్‌లు, వంట గ్యాస్ రూ.400లకే సరఫరా, సౌభాగ్యలక్ష్మి , అర్హులైన పేద మహిళలకు నెలనెలా రూ.3వేల జీవన భృతి, పేదలకు ఇండ్ల స్థలాలు, ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి రూ.15లక్షలు, స్వయం సహాయక మహిళా సంఘాలకు సొంత భవనాలు, మైనారిటీల సంక్షేమం కోసం రెసిడెన్షియల్ కాలేజీలను ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెలా పింఛన్‌లు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో అమీనుద్దీన్, ఆదినారాయణ, మహేశ్‌గౌడ్, సంతోష్‌నాయుడు, సంతోష్‌గుప్తా, యాదగిరి, సంతోష్‌గౌడ్, ఎస్‌కే బాబా, ఆబ్రహీమ్, సాబీర్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



మౌలాలిలో పాదయాత్ర చేపట్టి.. మైనారిటీలతో మాట్లాడుతున్న మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మౌలాలిలో వాహనదారుడిని ఆప్యాయతతో పలకరించి.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



ఆర్యవైశ్య సంఘం సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తాం..

### ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్



వెంకటాపురం డివిజన్, భూదేవినగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

మల్కాజిగిరి, అక్టోబర్ 25: ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు అందజేస్తామని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. బుధవారం వెంకటాపురం డివిజన్, భూదేవినగర్‌లో నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంబీసీ చైర్మన్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితా కిశోర్, అనిల్‌కిశోర్, శ్రీనివాస్, ఆశారాణి, సత్యనారాయణ, అమృత, సంతోష్, మోసిన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అండర్ - 13 ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ పోటీలు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 25 : యోనెక్స్ సన్ రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ అండర్-13 ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ పోటీలు గురువారం నుంచి 31 వరకు జరగనున్నాయని రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కారెడ్ల శ్రీనివాస్ రావు, జాయింట్ సెక్రటరి ఈవెంట్స్ అండ్ ప్రొటోకాల్ బ్యాట్ యూవీఎస్ బాబు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కోశాధికారి కె.వంశీధర్ పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ గచ్చిబౌలిలోని కొటక్ పుల్లెల గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీ లకు ఎల్ వి. సుబ్రమణ్యం, ఇండియా బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్ ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించనున్నట్లు వారు ఓ ప్రకటనలో తెలిపారు.



రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు

## ఉచిత వైద్య శిబిరం..మందుల పంపిణీ



ఉచిత వైద్య శిబిరంలో పరీక్షించి, మందులు అందజేస్తున్న డాక్టర్

నేరేడ్‌మెట్, అక్టోబర్ 24: ఉచిత వైద్య పరీక్షలకు విశేష స్పందన వచ్చింది. బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్ ఆర్కేపురంలో మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్రి అరుంధతి దవాఖాన నిర్వహించిన ఉచిత శిబిరానికి సుమారు 200మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

## నేడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం

మల్కాజిగిరి, అక్టోబర్ 25: మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ అరుంధతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గురువారం మచ్చ బొల్లారం డివిజన్, అంబేద్కర్‌నగర్‌లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేయనున్నారు. అరుంధతి దవాఖాన ద్వారా ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు.

## మతతత్వ బీజేపీకి కుత్బుల్లాపూర్‌లో ఆదరణ లేదు

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్,అక్టోబర్ 25: మతతత్వ బీజేపీ కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఆదరణలేదని ఎమ్మెల్యేకేపీ.వివేకానంద్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ప్రజలందరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతూ బుధవారం ఆయన సుభాశ్‌నగర్ డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎంఎస్ వాసు, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు గుబ్బల లక్ష్మీనారాయణను అపురూపకాలనీ, ఎస్ఆర్ నాయక్‌నగర్‌లోని వారి నివాసంలో ఎమ్మెల్యే వివేకానంద్ కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో చేరాల్సిందిగా ఎంఎస్ వాసు బృందాన్ని ఆహ్వానించారు. ఇందుకు వాసు అతని అనుచరులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరేందుకు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ అభివృద్ధిలో ప్రతిఒక్కరి భాగస్వామ్యం అవసరమని, అభివృద్ధిని కాంక్షించే వారు బీఆర్ఎస్ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ఆడబాల వెంకటరత్నం, అసెంబ్లీ సోషల్‌మీడియా కో-కన్వీనర్ ఎస్.కె.అనోక్, డివిజన్ ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షులుఎండీ.అజీజ్ పాల్గొన్నారు.



పచారంలో భాగంగా స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు






నేరేడ్‌మెట్‌లో మహశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి దసరా మేళ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, అశోక్, గణేశ్, బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, గౌలికర్ రవీందర్, ఉపేందర్ రెడ్డి, సందీప్‌గౌడ్, పరమేశ్, కాశీ విశ్వనాథ్ దేవాలయం వైస్ చైర్మన్ రమేశ్, అధ్యక్షుడు రాజారామ్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

– మల్కాజిగిరి, అక్టోబర్ 25